

కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతూ
కడియం కూతురు డా. కడియం కావ్యతో కుమ్మర్ల సంఘం నాయకులు

## కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్

**బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం**

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27 : గతంలో ఓట్ల కోసం కులాలను వాడుకుని అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమం కోసం కృషి చేసిన పార్టీలేమి లేవని, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం రాత్రి ఓగ్గు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కురుమ సంఘం ఆత్మీయ సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ కులాలను గాని, కుల వృత్తులను గాని గత ప్రభుత్వాలు పోత్సహించలేదని వారిని ఓటర్లుగానే చూశారు కానీ, వారి సంక్షేమం కోసం కృషి చేయలేదన్నారు. కానీ, సాధించుకున్న తెలంగాణలో అన్ని కులాలు అభివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందనే లక్ష్యంలో సీఎం కేసీఆర్ కుల వృత్తులను ప్రొత్సహించేందుకు కోట్ల నిధులు కేటాయించారన్నారు. అన్ని కులాలు ఆర్థికవృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని, రేపటి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ కొమురవెల్లి దేవస్థాన ఛైర్మన్ చేవెళ్లి సంపత్, ఎంపీటీసీ రజాక్ యాదవ్, మండల నాయకులు రవి, రాజబాబు, మల్లయ్యా, పెద్దిరాజు పాల్గొన్నారు.

**కడియంకు కుమ్మరి సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు**

అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించేందుకు స్టేషన్ ఘన్‌పూర్ కుమ్మరుల సంఘం నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కించాలని వారు కోరారు. మంగళవారం కడియం కావ్యను కలిసి వారు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఏదునూరి రమేశ్, యాదగిరి, చిన్న రమేశ్, శ్రీనివాస్, ప్రకాశ్, మల్లేశం, రాజు, రమేశ్, సముద్రాల సారంగపాణి, కందికొండ సంపత్, బాబు పాల్గొన్నారు.

**మండల కేంద్రంలో జోరుగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ప్రచారం ..**

మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులు జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రేపటి ఎన్నికల్లో కడియం శ్రీహరిని గెలిపించి ప్రాంత అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ మార్కెట్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, తిరుమలనాథ స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు రమేశ్, మాజీ ఎంపీటీసీ రమేశ్, వెంకటేశ్వర్ రెడ్డి, యాదగిరి, రామకృష్ణ, జీడీ ప్రసాద్, రవి, జగదీశ్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న పద్మశాలి నాయకులు

## దాస్యం కోసం పద్మశాలీల ఇంటింటా ప్రచారం

న్యూశాయంపేట, నవంబర్ 28 : పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేటలో పద్మ శాలి సంఘం నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు గుండు సదానందం, జానకిరాములు, కోడం సంపత్, గుజ్జేటి రాము, కందకట్ల సాంబమూర్తి, మెరుగు రాజు, రమేష్, శ్రీరాములు, సర్వేశ్వర్, గుండు కన్నయ్య, గోనె శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : ఓటుహక్కు ప్రజల చేతిలో వజ్రాయుధమని, దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య అన్నారు. లష్కర్‌బజార్‌లోని ప్రాక్టిసింగ్ హైస్కూల్‌లో 'అమ్మానాన్నలు ఇవ్వండి హామీ' అనే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షుడు కజాంపురం దామోదర్, అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, ఉపాధ్యక్షుడు నర్సయ్య, కొంగారపు రాజేందర్, కొండేటి మల్లారెడ్డి, పిట్టల సాంబయ్య, వర్ధిల్లు మలహర్రావు, కానుగుల రాజమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఓటుకు నోటు దొంగ రేవంత్..

- కార్యకర్తలకు బీమా ప్రీమియం చెల్లించనోడురూ.10 వేలు ఇస్తానని నమ్మిస్తున్నాడు
- కార్యకర్తలకు రూ. 26.11 కోట్ల బీమా ప్రీమియం చెల్లించిన పార్టీ బీఆర్ఎస్
- రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు
- తప్పుడు ఆరోపణల టీ-పీసీసీ చీఫ్‌పై కేసు పెట్టాలి
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం చారిత్రక అవసరం
- జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు తథ్యం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల



మాట్లాడుతున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

జనగామ, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఓటుకు నోటు కేసులో పట్టపగలు అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జనగామలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బీమా ప్రీమియం సొమ్ము చెల్లించనోడు..రూ.10 వేలు ఇస్తా అంటే నమ్ముతారా? అదే బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు రూ. 26.11కోట్ల బీమా ప్రీమియం చెల్లించిందని గుర్తుచేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌పై కేసు పెట్టాలన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం చారిత్రక అవసరమని ప్రజలు గుర్తించారని, జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు తథ్యం తేలిందన్నారు. తెలంగాణలో ఎన్నికలు అనగానే దేశంలోని బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు వచ్చారని, మభ్య పెట్టి ఓట్లు దండుకునేందుకే వీరంతా వచ్చారు తప్ప ప్రజల కోసం ఇంతకు ముందు ఎప్పుడైనా వచ్చారా? అని ప్రశ్నించారు. దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా ఉందని, దేశంలోని 28 రాష్ట్రాల్లో కంటే తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందన్న విషయాన్ని ఆర్థిక నిపుణులే చెబుతున్నారని అన్నారు. ఆర్థిక పరిస్థితి, ఉద్యోగాలపై బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తప్పుడుగా మాట్లాడారని, తెలంగాణలో 1.60 లక్షల ఉద్యోగాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇంకా 42 వేల ఉద్యోగాలు ఇవ్వబోతోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఉత్తవేనని, యువతను మభ్య పెట్టేందుకు రాజీవ్ క్విజ్ ప్రోగ్రామ్ పెట్టి జూలై 9న చేస్తామని చెప్పి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. 40లక్షల పైచిలుకు సభ్యత్వాలు అన్న రేవంత్‌రెడ్డి కార్యకర్తల ఇన్స్యూరెన్స్ ప్రీమియం డబ్బు కూడా చెల్లించలేదని, జెండాలు మోసే కార్యకర్తలకే న్యాయం చేయలేని రేవంత్ ప్రజలకేం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. అదే బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తల కోసం రూ. 26.11 కోట్లు ప్రీమియం డబ్బులు చెల్లించి రక్షణ కల్పిస్తున్నదని చెప్పారు. తప్పుడు ఆరోపణ చేసిన రేవంత్‌పై కేసు పెట్టాలని, 3 గంటల కరెంట్ వ్యాఖ్యలపైనే నీ జ్ఞానం తెలిసిందని, 10 హెచ్‌పీ అన్నప్పుడే నీ జ్ఞానం తెలిసిందని రేవంత్‌పై పొన్నాల మండిపడ్డారు. ఏమన్నా ఇంగిత జ్ఞానం ఉందా..? వ్యవసాయం గురించి, రైతుల గురించి తెలుసా..? నీది నాలుకా..తాటిమట్టా..? ఎప్పుడూ డిపాజిట్ రాని చోట్ల బీసీలకు ఇచ్చారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కామారెడ్డి చుట్టూ ఉన్న 12 నియోజకవర్గాల్లో ఒక్కరికి కూడా బీసీలకు ఇవ్వలేదని, పోరాటం, ఒత్తిడి వల్లే తెలంగాణ వచ్చిందని, సోనియా గాంధీ ఇవ్వలేదని పొన్నాల స్పష్టం చేశారు. కర్ణాటకలో 5 గంటల కరెంట్ ఇవ్వడంలేదని, అలాంటిది తెలంగాణలో అమలు చేస్తామంటే ప్రజలు నమ్మరని అన్నారు. రైతుబంధు ప్రారంభంలో వద్దన్నారు..ఇప్పుడు కూడా వద్దన్నారు..ప్రజలు కాంగ్రెస్‌కే ఓటేస్తారనే నమ్మకం ఉంటే ఎందుకు చెల్లింపును ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయి చరిత్ర సృష్టించడం ఖాయమని, ఇది చారిత్రక అవసరం అని జనగామలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు తథ్యం అని పొన్నాల స్పష్టం చేశారు. దేశంలో అప్పులు లేకుండా పాలన సాగిస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందా..? పరిమితికి లోబడే తెలంగాణ అప్పులు చేస్తోంది కదా..? ప్రజలు చారిత్రక నిర్ణయాన్ని తీసుకోబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ , బీజేపీ అగ్ర నేతలు తెలంగాణ మీద పడ్డారు. తప్పుడు మాటలు మాట్లాడితే దొంగచాటున అధికారం రాదని స్పష్టం చేశారు.

# పశ్చిమ అభ్యర్థి దాస్యం గెలుపు ఖాయం

- కార్పొరేటర్ సంకు నర్సింగరావు
- సీఎం ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



కాజీపేట : సోమిడిలో సభకు వెళుతున్న వాహనానికి జెండా ఊపుతున్న డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్

కాజీపేట, నవంబర్ 28: పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని 47వ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. నగరంలోని కేఎంసీ మైదానంలో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు కాజీపేటలోని 47, 62, 61 డివిజన్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ వాహనాలకు ఆయనతో పాటు సీనియర్ నాయకులు పాలడుగుల శివకుమార్, మర్యాల కృష్ణ, రమేశ్, సాంబయ్య జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దువ్వ కనకరాజు, కోటి లింగం, గబ్బెట శ్రీనివాస్, రామస్వామి, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి, పెద్దికాసు నాగరాజు, కమ్మరి రాజ్‌కుమార్, క్రిస్టోఫర్, కొంతం మల్లేశ్, కొత్తరవి, మైలారం శంకర్, పసునూరి మనోహర్, ఇన్‌చార్జి దశరథం, పాము రాజేశ్, భిక్షపతి, పోతుల సాంబయ్య, రామ్, యాదగిరి, కాంపెల్లి లక్ష్మణ్, గబ్బెట సిద్ధు, శరత్, అనిత, ఎనగందుల మాలతి, రేణుక, నాయిని విజయ, కొండేటి మంజుల, విజయ్, రాంచందర్, హేమంత్, రాజు పాల్గొన్నారు.

**సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

గిర్మాజీపేట : కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు 29వ డివిజన్ నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచర్ల రాము, సదాంత్, గట్టు చందుగౌడ్, రుద్ర శ్రీను, ఎండీ షఫీ, కొప్పుల సతీశ్, తాళ్ళపెల్లి రమేశ్ గౌడ్, నక్క జ్యోతి, ఎండీ తహసీనా, గుడిబోయిన శ్రీనివాస్, అలవాల జైరాజ్, వంగూరి వేంకటేశ్వర్లు, మహ్మద్ జలీల్‌పాషా, గౌస్‌పాషా, ఫర్దీన్, సింగారపు వంశీ, రాచర్ల లక్ష్మణ్, మహమ్మద్ జావీద్, ఈటల రాధిక, గొట్టె హేమలత, శ్రీలత, అర్చన, రోజా, రాణి, పూజారి సారంగపాణి, తాళ్లపల్లి శంకర్, మైదం కరుణాకర్ పాల్గొన్నారు.



గిర్మాజీపేట: 29వ డివిజన్ నుంచి రాచర్ల రాము ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**5వ డివిజన్ నుంచి..**

హనుమకొండ చౌరస్తా : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు 5వ డివిజన్ నుంచి ప్రజలు భారీగా తరలివెళ్లారు. మాజీ కార్పొరేటర్ తాటిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో 1200 మంది సభకు వెళ్లారు. డివిజన్ అధ్యక్షుడు బొళ్లపెల్లి చందర్, నలుబోలు రాజా, కానుగంటి అరవింద్, అనిశెట్టి జీవన్, మల్లయ్యా, మీనయ్యా, లలిత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేయూ వీసీ ప్రొఫెసర్ రమేశ్

## విద్యతోనే వ్యవస్థ నిర్మాణం

**జ్యోతిబాపూలే వర్ధంతిలో కేయూ వీసీ రమేశ్**

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : విద్యతోనే వ్యవస్థ నిర్మితమవుతుదని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ అన్నారు. కేయూ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆకుతోట శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జ్యోతిబా పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వీసీ మాట్లాడుతూ మహనీయుల సంస్కరణలు, దాని ద్వారా వచ్చిన మార్పుల ఆచరణ తగ్గిందన్నారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ యూనివర్సిటీని కాపాడుకుందామన్నారు. అంతకుముందు దూరవిద్య ప్రాంగణంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావుతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వరంగల్ నిట్‌లో..**

వరంగల్ నిట్‌లో ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నిట్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దిలీప్ కుమార్, ఆకుల కుమార్, పరాంకుశం దయాకర్, బొట్టు శ్రీను, సాంబయ్య, శ్రీనివాస్, సురేశ్, జహీర్, ఉద్యోగులు పాల్గొన్నారు.